
బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో గాంధీ, కార్పొరేటర్ సింధు ఆదర్శరెడ్డి తదితరులు


నానక్‌రాంగూడలో ప్రచారంలో ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, నాయకులు


భెల్ ఎంఐజీ కాలనీలో ర్యాలీలో పాల్గొన్న గాంధీ, కార్పొరేటర్ సింధుఆదర్శరెడ్డి

మళ్లీ గెలిపిస్తే ..మరింత అభివృద్ధి

- కారు గుర్తుకే ఓటేయ్యండి
- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ
- నానక్‌రాంగూడలో ఇంటింటి ప్రచారం


కరపత్రాలతో ప్రచారం చేస్తున్న నాయకులు


ప్రచారం చేస్తున్న గాంధీ కుమార్తె ప్రణీతగాంధీ


చందానగర్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి

రాయదుర్గం: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ ఓటర్లను కోరారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలో ఎన్నిక ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ గెలిపిస్తే అభివృద్ధిని రెట్టింపు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల విస్తరణ, లింకురోడ్లు, ఫ్లైఓవర్లు గచ్చిబౌలి డివిజన్‌లో అత్యధికంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెట్రో సౌకర్యం ఏర్పడితే ఇక రాకపోకలు మరింత వేగవంతమవుతాయన్నారు.

ఆలయాల్లో పూజలు..

నానక్‌రాంగూడలో చారిత్రక రంగనాథస్వామి ఆలయం, హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీఆర్‌ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజు నాయక్, రమేష్‌గౌడ్, నరేష్, జంగయ్య, సతీష్, అంజమ్మ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

భెల్ ఎంఐజీ కాలనీలో ప్రచార ర్యాలీ

శేరిలింగంపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా భెల్ ఎంఐజీ కాలనీలో బుధవారం భారీగా ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, భారతినగర్ కార్పొరేటర్ సింధుఆదర్శరెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్ళు, కార్యకర్తల జేజేలు హోరుగా సాగింది.అనంతరం స్థానిక నాయకులు శ్రీనివాస్ సొహైల్ బృందంతోపాటు ఐరో 50 మంది యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గాంధీ పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరోసారి అవకాశం ఇస్తే మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. అంతకుముందు స్థానిక పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

9 సంవత్సరాలు...
9 వేల కోట్లతో అభివృద్ధి...

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలోని రాజేందర్‌రెడ్డినగర్ కాలనీ, సత్య ఎన్‌క్లేవ్, సురక్ష ఎన్‌క్లేవ్, విద్యానగర్, డిఫెన్స్, అర్జున్‌రెడ్డి కాలనీలలో బుధవారం డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ మంజుల ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత గడిచిన 9 సంవత్సరాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.9వేల కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా షీ టీమ్‌లు, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రఘుపతిరెడ్డి, గురుచరణ్ దూబె, నాగరాజు, ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, మల్లేష్ గుప్తా, లక్ష్మారెడ్డి, అక్బర్‌ఖాన్, యూసుఫ్, ఎల్లమయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కుటుంబసభ్యుల ప్రచారం

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీ కుటుంబసభ్యులు కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కాలనీ ఏ బ్లాక్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. గాంధీ కుమారుడు పృథ్వీగాంధీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీతగాంధీ ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. భారీ మెజారీతో గాంధీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

చివరిరోజు ముగ్గురు నామినేషన్ల ఉపసంహరణ

- పోలింగ్ బరిలో 31 మంది

గచ్చిబౌలి: నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజు ముగ్గురు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న వారి సంఖ్య ఐదుకు చేరిందన్నారు. బుధవారం దళిత బహుజన పార్టీ అభ్యర్థి ఏ.రాజు, స్వతంత్ర అభ్యర్థులు జనపల దుర్గాప్రసాద్, ఎం.ప్రభు నామినేషన్లు ఉపసంహరించుకున్న వారిలో ఉన్నారు. మంగళవారం ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. 41 మంది నామినేషన్లు వేయగా ఐదుగురు రిజక్ట్ అయ్యారు. 36 మందిలో ఐదుగురు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. పోలింగ్ బరిలో 31 మంది నిలిచారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ ప్రధాన పార్టీలకు చెందిన వారు కాగా వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మరో 28 మంది బరిలో నిలిచారు. అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామని రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

రామ్‌దేవ్‌రావ్ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం


బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులు

ఆల్విన్‌కాలనీ: రాందేవ్‌రావ్ ఆసుపత్రి, వికేఆర్ బ్లడ్ సెంటర్ కలిసి సంయుక్తంగా వికేఈఆర్ బ్లడ్ సెంటర్‌ను ఏర్పాటు చేశాయి.ఈ సెంటర్‌ను ఆసుపత్రి చైర్మన్ జె. విక్రందేవ్ రావు ముఖ్య అతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. వికేఆర్ బ్లడ్ సెంటర్ అధ్యక్షులు వెంకట్, రాందేవ్‌రావ్ ఆసుపత్రి ట్రస్టు సభ్యులు జే. మీరారావు, అపర్ణ రావు, ప్రశాంతిరెడ్డి, ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కే. కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరల్లో రక్తాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. బ్లడ్ సెంటర్‌ను డాక్టర్ సుమన పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జేపీనగర్ కాలనీలో బీఆర్‌ఎస్ ప్రచారం


ఎమ్మెల్యే గాంధీకి మద్దతుగా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

మియాపూర్: డివిజన్ పరిధిలోని జేపీనగర్ కాలనీలో నియోజకవర్గ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం మనకు అండగా నిలిచిన నేత గాంధీ అని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గాంధీని గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల ప్రచారం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్, హెచ్‌యంటి హిల్స్‌లో బుధవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్‌యస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. బీఆర్‌యస్ పార్టీ విజయం తథ్యమన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందన్నారు.

వివేకానందనగర్ డివిజన్ పరిధిలో..

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రాజునగర్ కాలనీలో బుధవారం వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానందనగర్‌లో మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి గాంధీకి విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్ రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

మీ సేవకుడిగా వస్తున్నా.. ఆశీర్వదించండి


ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో నాయకులు, కార్యకర్తలతో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

హఫీజ్‌పేట్ : మీ ఇంటి బిడ్డగా..మీ సేవకుడిగా వస్తున్న నన్ను ఆదరించండి అంటూ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ ప్రజలను కోరారు. బుధవారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ముందుకు తీసుకువచ్చిందన్నారు. పేద ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు జమీర్ లీమ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనప్రియ అపార్ట్‌మెంట్స్‌వాసుల మద్దతు

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్‌మెంట్స్‌వాసులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు కార్పొరేటర్ పూజిత గౌడ్ ఎన్నికల తెలిపారు .హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బీఆర్‌ఎస్ పార్టీ శేరిలింగంపల్లి యూత్ అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, ఉద్యమ నాయకులు రంజిత్ రెడ్డి, యువసేన అధ్యక్షులు శివకుమార్, విక్రమ్‌రెడ్డి, అడ్డగుట్ట శేరిలింగంపల్లి వాసి సాయి వెంకట్ కిరణ్‌లకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఉద్యమకారులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉద్యమ కారులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలో జగదీశ్వర్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ఈ గెలుపు ఒక గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు.


ఉద్యమ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న జగదీశ్వర్ గౌడ్


జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద పార్టీ కరపత్రాలతో ప్రచారం చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

సాకి చెరువు పరిశీలన

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని సాకి చెరువు వద్ద బిహార్ ప్రజలు చేసుకునే ఛట్‌పూజకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని సాకి చెరువును అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పూజ సందర్భంగా చెరువులో స్నానాలు చేస్తారని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నార న్నారు. శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు,ఎంటమాలజి విభాగం నాగార్జున రెడ్డి, రాంకీ సుమన్ ల తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్య దీపారాధన

రాయదుర్గం: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో నిత్య దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెల రోజుల పాటు పెద్ద ఎత్తున ఆలయంలో దీపాలను వెలిగిస్తున్నారు. కార్తీక మాసం మొత్తం నిత్య దీపారాధన జరుగుతుందని ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి తెలిపారు.

ఎల్బీస్టేడియంలో ప్రి క్రిస్మస్ వేడుకలు

మాదాపూర్: ప్రజాక్షేమం, శాంతి, శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రీ క్రిస్మస్ వేడుకలను ఈనెల 24, 25 ,26వ తేదీలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు గణిత శాస్త్రజ్ఞుడు , విద్యావేత్త జీసీకే కన్వీనర్ డాక్టర్ డబ్ల్యూ ఎఫ్ కుముయి తెలిపారు. బుధవారం మాదాపూర్‌లోని వెస్టీన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలు రోజు సాయంత్రం 5గంటలకు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

కాలనీల్లో బీజేపీ విస్తృత ప్రచారం


హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో విద్యార్థులకు పార్టీ కరపత్రాలు ఇస్తున్న రవికుమార్ యాదవ్

హఫీజ్‌పేట్ : బీజేపీకి ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం హఫీజ్‌పేట్, మాదాపూర్ డివిజన్ల పరిధిలోని సాయినగర్ కాలనీ, గోకుల్ ప్లాట్స్‌లో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు.

బీజేపీ విజయం తథ్యం

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని ఈ పార్టీ అభ్యర్థి ఎం రవికుమార్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఖాజాగూడ ఎస్సీ సంఘం నాయకులు పలువురు గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతోందన్నారు. కరోనా విపత్తులో ఉచిత టీకాలు, బియ్యం అందించి పేదలను ఆదుకున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హన్మంతునాయక్, నాయకులు భరత్, అరుణ్‌గౌడ్, ప్రసాద్, దుర్గారామ్ పాల్గొన్నారు.


బీజేపీలో చేరిన వారితో పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

మోసపోతే అరిగోస పడతాం


సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోతే అరిగోస పడతామని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రేషన్‌డీలర్ల, సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం సభ్యులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం సభ్యులు మహిపాల్‌రెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. అనంతరం బీఆర్‌ఎస్ అభ్యర్థి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి ,షాదీముబారక్, ఆసరా పెన్షన్, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు అండగా నిలుస్తోందని వివరించారు.

మహిపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు..

పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి అతీక్ తమ బృందంతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఎల్ఐజీ, మ్యాక్ సొసైటీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, షకీల్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌బస్తీలో ఇంటింటి ప్రచారం..

పటాన్‌చెరు టౌన్: తెలంగాణ ప్రాంతాన్ని దోచుకున్న కాంగ్రెస్, తెలంగాణ ప్రజలపై విషం చిమ్ముతున్న బీజేపీ ప్రజలు నమ్మి గోసపడవద్దని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, పటాన్‌చెరు క్షత్రియ రాజ్‌పుత్ అధ్యక్షుడు రాజేందర్‌సింగ్ అన్నారు. పట్టణంలోని కమ్మర్‌బస్తీలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

కాంగ్రెస్, బీజేపీల వాగ్దానాలను నమ్మొద్దు..



రామచంద్రాపురం(పటాన్‌చెరు): కాంగ్రెస్, బీజేపీల వాగ్దానాలను నమ్మొద్దని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ కాలనీలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ అసోసియేషన్, తెలంగాణ బ్రాహ్మణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలకు ముఖ్య అతిథిగా హాజరైన మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామంటూ ప్రకటించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా రైతుల పాలిటవరంగా ఉన్న ధరణి పోర్టల్ రద్దు చేస్తామని చెప్పడం విచారకరమన్నారు. ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్లపై మురుగు


చందానగర్‌లో మురుగునీటిలో నడవలేక ఇబ్బందిపడుతున్న పాదచారి


హఫీజ్‌పేట్ డివిజన్ మదీనాగూడ వద్ద..

హఫీజ్‌పేట్ : చందానగర్, మదీనాగూడ ప్రధాన రోడ్లపై నెలల తరబడి పారుతున్న డ్రైనేజీతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.చందానగర్ డివిజన్ పరిధి జాతీయ రహదారిపై మ్యాన్‌హోల్ పొంగిపోర్లుతుంది. ముంబాయి జాతీయ రహదారి విస్తరణతో నాలాలు ఎక్కడికక్కడ మూసుకుపోవడంతో మరుగు రోడ్లపై పారుతుంది. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణనగర్ ప్రధాన రోడ్డుపై కూడా ఇదే సమస్య. నాలా కల్వర్టు పనుల్లో ఆలస్యంతో వ్యాపార సముదాయాల ముందు మురుగునీరు పారుతుండడంతో దుకాణదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నాలా విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్డుపై వెళ్ళాలంటే దుర్గంధం...

చందానగర్ ప్రధాన రోడ్డుపై వెళ్ళాలంటే మురుగునీటి నుంచే వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సలీం, శాంతినగర్